


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 11, డిసెంబర్ 2024 పేజీలు: 04



## నేటి నుంచి శ్రీ పబ్బతి

# ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు, జాతర

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–డిసెంబర్ 10:**

నల్లమలో నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన పిలిస్తే పలికే భక్తుల కొంగుబంగారంగా పిలువబడుతున్న శ్రీ పబ్బతి మద్దిమడుగు ఆంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 11 నుంచి 15 వరకు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆంజనేయ మాలధారణ ధరించిన భక్తులు 41 రోజుల పాటు కటోర మాల దీక్ష చేపట్టి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు బాల విరమణ కార్యక్రమం చేస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల నుండి అత్యధికంగా

మిగతా 2లో..







## పాలకుర్తి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి

- మంజూరు చేసిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర
- కృషి చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

2లో..

## దళిత విద్యార్థులకు వ్యవసాయ విద్య

# అందని ద్రాక్షలా మారుస్తున్న ప్రభుత్వం

### తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యవసాయ కళాశాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి

### ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన భారతీయ జనతా పార్టీ యువ నాయకులు నారపాక అశోక్



**జగిత్యాల, (నేటి ఫోకస్ న్యూస్)– డిసెంబర్ 10:**

జగిత్యాల జిల్లాలోని కోరుట్ల పట్టణంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యవసాయ కళాశాలలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ ఇప్పించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్.లత ప్రజావాణిలో వినతి పత్రం

మిగతా 2లో..



# నేటి నుంచి శ్రీ పబ్బతి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు, జాతర

(మొదటిపేజీ తరువాయి..)

హాజరు కానున్నారు. హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామం నుండి 52 కిలోమీటర్ల దూరంలో మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయం ఉన్నది.

### నిష్ఠితతో శ్రీ హనుమాన్ దీక్షలో హనుమాన్ స్వాములు..

మద్దిమడుగు క్షేత్ర పాదాలను స్పర్శిస్తూ కదిలే కృష్ణమ్మ భక్తుల పాపాలను కడుగుతుందని శోభియ భారంగా కరివిందు చేస్తూ ఉంటుందని వారి నమ్మకం. ఆంజనేయ స్వామి వారిని మనస్ఫూర్తిగా సేవిస్తే తీరని బాధలు అడ్డు ఉండవని, గాలి, ధూళి లాంటి మానసిక బాధలు,మొండి వ్యాధులను నయం చేసే దేవుడిగా, సంతానార్తులకు సంతానాన్ని ప్రసాదించే ఇలవేల్పుగా మానసిక ఆందోళనలు హరించే స్వామిగా ఇలా కొలిచే భక్తులకు కొంగుబంగారంగా ఆ దేవదేవుడు కొనియాడ పడుతున్నాడు. స్వామివారికి 41 రోజులు నిష్ఠతతో దీక్ష పరీక్షల్లో చేస్తే ఎలాంటి కోరికలు అయినా నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకు ప్రతి ఏడాది రెండు పర్యాయాలు భక్తులు శ్రీ హనుమాన్ దీక్షను వేలాదిగా సేకరిస్తూ ఉంటారు.

### స్వామి వారి ఆలయ విశిష్ట చరిత్ర..

రాష్ట్రంలో పవిత్ర పుణ్య క్షేత్రాలలో ఒకటైన నాగర్ కర్నూల్ జిల్లాలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఒకటి. పచ్చదనానికి నిలయమైన నల్లమల కొండలపై ప్రవహించే కృష్ణా నది ఉత్తర వాహినిగా పశ్చిమ భాగాన దుందుభి నది సంభవించు రెండు నదుల కలయిక నడుమ 12 కి. మి దూరంలో ప్రకృతి రమణీయ దృశ్యముల నడుమ వెలసిన ప్రకృతి ఒడిలో సహజంగా ఒదిగిన మద్దిమడుగు పుణ్యక్షేత్రానికి కృష్ణానది ఒక ఆభరణం లాంటిదే. క్రీస్తు శకం 1120 కాలము నాడు అలనాటి ఆటవికులకు స్వయంభుగా స్వామివారి దర్శనం ఇచ్చి ఉండేనని చర్చించుకుంటారు.

### శక్తివంతమైన తల్లి కోట మైసమ్మ..

అత్యంత మహిమాన్విత శక్తి క్షేత్రంగా మద్దిమడుగు లో వెలసిన కోట మైసమ్మ అమ్మవారు అగ్రస్థానాన్ని వహిస్తుంది. ప్రతి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుంటారు. సహస్ర కోటి లాభాలతో పిలుపు రద్దుకుంటున్న జగన్నాథ పంచేంద్రియాలను నిగ్రహిస్తూ కొజ్జా భూతాత్మకమైన శరీరాన్ని భరిస్తూ ప్రకృతి శక్తులను నియంత్రిస్తూ కలియుగంలో దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేయడానికి జగన్నాథ్ ఈ క్షేత్రం కోట మైసమ్మ అమ్మవారి గా అవతరించింది.

### శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవా కార్యక్రమాలు..

మద్దిమడుగు ఆంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు ఈనెల 11 నుండి 15 తారీకు వరకు రోజువారీ కార్యక్రమాలు ఇలా జరగనున్నాయి. 11న బుధవారం ఉదయం నిత్యార్చన విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచ గవ్యం, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణం ఉష్ణవాహక సేన 12న విగ్నేశ్వర పూజ, హోమం, రుద్ర హోమం, స్వామివారి సహస్ర నామార్చన, బలిహరణ, నీరాజనం మంత్రపుష్పం, సాయంత్రం చండీ హోమం బలిహరణం తీర్థ ప్రసాద వితరణ, రాత్రికి అశ్వవాహన సేవ, 13 న విగ్నేశ్వర పూజ, మూలమంత్ర హోమములు, హనుమాన్ వ్రతం సాయంత్రం నిత్యోపసానలు, బలిహరణ, రాత్రికి పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం, మంగళ హారతి గజవాహన సేవ, 14న రోజువారీ పూజా కార్యక్రమాలతో పాటు రాత్రికి సీతారాముల కళ్యాణ మహోత్సవం గరుడవాహన సేవ రాత్రి 9:30 నిమిషాలకు హనుమాన్ మహా పడిపూజ కార్యక్రమం హనుమాన్ దీక్ష స్వాముల సమక్షంలో భక్తిశ్రద్ధతో అత్యంత వైభవంగా నిర్వహించబడును. 15 న పూజలతో పాటు మన్య సూక్తములతో ఆంజనేయ స్వామి వారికి 108 కలశములచే మహా స్నానం నిర్వహించబడును. తదుపరి హనుమాన్ గాయత్రి హోమం మహా పూర్ణహుతి తో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

### బ్రహ్మోత్సవాలకు మంత్రులు ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు!: దశావత్ రాములు నాయక్ (దేవస్థాన చైర్మన్)



నల్లమల్ల ప్రాంతంలో జరగనున్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి మద్దిమడుగు బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్న హనుమాన్ స్వాములు ఆంజనేయ భక్తులకు అవసరాల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహాయ సహకారాలతో దేవస్థాన పాలకమండలి అదేవిధంగా దేవస్థాన ఆలయ సిబ్బంది తో కలిసి అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ రాములు నాయక్ తెలియజేయడం జరిగినది. అదేవిధంగా ఈ బ్రహ్మోత్సవాలకు నల్లమల్ల ప్రాంత వాసి అయిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కీ ఆహ్వానం ఇవ్వడం జరిగింది. కావున వారితోపాటు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ వచ్చే అవకాశాలు ఉన్నాయని వారితోపాటు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.

### హనుమాన్ భక్తుల కోసం నిత్య అన్నదానం: బి.రంగాచారి (కార్యనిర్వాహణాధికారి)



శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ దశావత్ రాములు నాయక్ చొరవతో అదేవిధంగా దాతల సహకారముతో దూర ప్రాంతాల నుంచి శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి భక్తులు, వారి మొక్కులు తెరుచుకునే దానికి వచ్చే ఆంజనేయ భక్తులకు స్వాములకు శాశ్వత నిత్యఅన్నదానం చేయుటకు నిశ్చయించుకుని నిశ్చయించడం జరిగినది. అదేవిధంగా ఇట్టి నిత్యాన్నదానానికి 11 వేల నూట పదహారు రూపాయలు ఇచ్చిన దాతలను పోషకులుగా, 25 వేల నూట పదహారు రూపాయలు ఇచ్చిన వారిని రాజ పోషకులుగా, 50 వేల నూట పదహారు రూపాయలు ఇచ్చిన వారిని మహారాజపోషకులుగా, 1 ఒక లక్ష రూపాయలు ఇచ్చిన వారిని విశిష్ట మహారాజ పోషకులుగా గుర్తించడం జరుగుతుంది. దాతలు కోరిన రోజున వారి కుటుంబ సభ్యుల పేరు అన్న సంతర్పణ జరుపబడును. దాతలు సమర్పించిన విరాళముల నగదును 10 సంవత్సరాలకు ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టి సొమ్ము జిరాక్స్ కాఫీనిదాతలకు అందిస్తాము. ఫిక్స్ చేయగా వచ్చిన డబ్బుతో అన్నదానము నిర్వహించబడును. దాతలు తమకు తోచిన విధముగా నగదు విరాళములు అందజేయవచ్చు.

# దళిత విద్యార్థులకు వ్యవసాయ విద్య అందని ద్రాక్షలా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)



సమర్పించడం జరిగింది. ఈ సంధర్బంగా కొడిమ్యాల మండల పార్టీ కార్యదర్శి పొనుగంటి రమణాచారితో కలిసి నారపాక అశోక్ మాట్లాడుతూ.. 2023సంవత్సరంలో గత ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల మంజూరు చేసి వెంటనే ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇచ్చి 2023 డిసెంబర్ నెలలో కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ఎస్సీ హాస్టల్ బిల్డింగ్ లో ప్రారంభించి, బీఎస్సీ అగ్రికల్చర్ మొదటి సంవత్సరం తరగతులను నిర్వహిస్తున్నారని,నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో గురుకులాలను అంధకారంలోకి నెట్టివేస్తూ షెడ్యూల్ కులాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 - 2025 విద్యా సంవత్సరంనకు సంబంధించి అర్ధ సంవత్సరం పూర్తి అవుతున్నా కూడా ఇప్పటివరకు అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ ఇవ్వడం లేదని దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థినిలందరికీ ఉన్నత విద్యను దూరం చేసినట్లు అవుతుందన్నారు.ప్రవేశాల ప్రకటన ఆలస్యం చేయడం నిమ్నజాతి వర్గాలను అణచివేయాలనే రెడ్డి కుల, అగ్రవర్ణాల కుట్రలో భాగమే అని దళిత సమాజం భావించక తప్పదని, గత ప్రభుత్వం అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం పూర్తి అవుతున్నా కూడా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖకు ఇప్పటివరకు మంత్రి లేకపోవడం ఈ శాఖను రేవంత్ రెడ్డి తన దగ్గర పెట్టుకొని కావాలనే గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాడని ఆరోపించారు. వెంటనే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిపి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ కు మంత్రిని నియమించాలని గురుకులాల పైన శ్రద్ధ వహించి సంపూర్ణ సమాచారం తెప్పించుకొని సౌకర్యాలను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. 2024 - 2025 విద్యా సంవత్సరమునకు సంబంధించి ఇప్పటికే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు మహాత్మా జ్యోతిబాపూలే వ్యవసాయ కళాశాల కరీంనగర్ వంటి కాలేజీలలో అడ్మిషన్ ప్రక్రియ పూర్తి అయిపోయినందున తక్షణమే ప్రభుత్వం స్పందించి జగిత్యాల జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో నడుస్తున్న వ్యవసాయ కళాశాలకు ప్రవేశాల ప్రకటన విడుదల చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్ కి పునాదులు వేయాలని లేకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేశాలకు ఇప్పటికే చాలా ఆలస్యం జరిగిందని ప్రభుత్వ అసమర్ధతతో మరింత ఆలస్యం జరిగితే జరిగే పరిమాణాలు తీవ్రంగా ఉంటాయని నారపాక అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




# పాలకుర్తి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 10:

ఏండ్లుగా ఎదురు చూస్తూన్న ప్రజల మౌలిక సదుపాయాల ముఖ్యమైన వైద్యానికి ఎన్నో ఏండ్లు గా నోచుకోక సరైన ఆసుపత్రులు లేకపోవడం,ఉన్న బెడ్‌లు సరిపోక రోగులు పడుతూన్న ఇబ్బందులు చూసి రోగులు బెడ్లు దొరకక మహబూబాబాద్, వరంగల్ వైద్యానికి గత పాలకులు తమకు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తూ ఎన్నికల హడావుడి హామీలు ఇచ్చి ఆచరణలో శూన్యం చూపించిన,గత బిఆర్ఎస్ ప్రభుత్వం అదిగో తొర్రూరుకి 100 పడకలు ఆసుపత్రి వచ్చింది.. అనేవారు కానీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వున్న చందాగా వుంటే చూసి చలించి పోయినా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంటనే ఆసుపత్రికి కావాల్సిన సదుపాయాలు అప్గ్రేడ్ కోసం సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ కలిసి నియోజకవర్గంలో పెండింగ్లో వున్న సమస్యలని వివరించారు.. తమకు వెంటనే తొర్రూరు 100 పడకలు ఆసుపత్రి పాలకుర్తి 50 పడకలు ఆసుపత్రి ఏర్పాటు చేయాలని గతంలో హామీకే పరిమితమైనాయి..ఆసుపత్రి కావాలని విజ్ఞప్తి చేయగా మంత్రి వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ వెంటనే పాలకుర్తి కి 50 పడకలు ఆసుపత్రి తొర్రూరుకి 100 పడకలు ఆసు పత్రి మంజూరు చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ



వరంగల్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 10

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం అదాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్ధం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు.వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనీఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82 వరంగల్ 61 వున్నాయి.

అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలి.ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు అట్టి వాహనదారులకు ఆర్టీఐ ద్వారా 03 నెలలు లైసెన్సు రద్దు చేయడం అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకో బడుతాయని ఏసిపి తెలియజేశారు. ఈ కార్యక్రమములో వరంగల్, హనుమకొండ,కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి,నాగబాబు,ఎస్.ఐలు క్రాంతికుమార్,రామారావుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గోన్నారు.




## సికింద్రాబాద్ లో జరిగే నిరుద్యోగ జాబ్ మేళ అప్రెంటిషిప్ ను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్సి కార్పొరేషన్, కార్యనిర్వాహక సంచాలకులు కె. శ్రీనివాసరావు

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 10

జిల్లాలోని నిరుద్యోగులు ఈ నెల 11 వ తేదిన సికింద్రాబాద్ లో జరిగే నిరుద్యోగ జాబ్ మేళ అప్రెంటిషిప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సి కార్పొరేషన్, కార్యనిర్వాహక సంచాలకులు కె. శ్రీనివాసరావు, నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

డిపార్టుమెంటు అఫ్ టెక్నాలజీ ఎడుకేషన్ తెలంగాణ వారు సికింద్రాబాద్ లోని సర్దార్ పటేల్ కాలేజి లో నిరుద్యోగ జాబ్ మేళాను ఉదయం9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఇట్టి జాబ్ మేళాకుసం.2020-2024 సంవత్సరంలో పాసైన ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, ఫార్మసీ, టెక్నికల్ వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిగతా వివరాలకు ఫోన్ నెం. 9849828586, 8185909695, నంబర్లలో సంప్రదించాలని కోరారు..

## తెలంగాణ తల్లి విగ్రహం మార్పు అతిఉత్సాహం

### తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృత అభిషేకం.

### కేటీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 10:



తెలంగాణ తల్లి విగ్రహం నుండి బతుకమ్మను వేరుచేసి తెలంగాణ ఆడపడుచులను అవమానపరిచారని, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేష్ అన్నారు. మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రెండవ వార్డు అన్న నగర్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి గజ్జల నాగేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గజ్జల నాగేష్ మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన వాటిని అమలు పరచకుండా, రేవంత్ రెడ్డి సర్కార్ అతిఉత్సాహంతో ప్రజల మనోభావాలను దెబ్బతీయడం సరైన పద్ధతి కాదు అని హెద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు అనిత ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ టి.న్ శ్రీనివాస్, ఉద్యమ నాయకులు జంగిలి రాజు, సాయి కిరణ్, కనకయ్య, షేర్వాణ్, జంగల మురళి యాదవ్, సీనియర్ నాయకులు పనస సంతోష్, కిరణ్, దేవులపల్లి శ్రీనివాస్, 2వ వార్డు అధ్యక్షుడు కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యం సాహసం సవాళ్ళను స్వీకరించడం విద్యార్థి దశ నుడి అలవర్చుకోవాలి




### అంగరంగ వైభవంగా సెయింట్ పీటర్స్ స్కూల్ ప్రేరణ వేడుకలు

### ప్రేరణ వేడుకల కు హాజరైన డిఆర్.డి.ఓ మాజీ ఛైర్మెన్ డాక్టర్ సతీష్ రెడ్డి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 10:

విద్యార్థి దశ నుండే ధైర్య సాహస సవాళ్ళను స్వీకరించడం అలవర్చుకుంటే భవిష్యత్తులో ఎలాటి ఒతిడినైనా తట్టుకుని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, డిఆర్.డి.ఓ మాజీ ఛైర్మెన్, ఎయిరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ రెడ్డి అన్నారు. బోయిన్ పల్లి సీతారాం పురం సెయింట్ పీటర్స్ స్కూల్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రేరణ 2024 పేరిట నిర్వహించిన వేడుకలకు 5వేల మంది విద్యార్థుల తల్లిదండ్రులు, వేయిమంది పూర్వ విద్యార్థులను ప్రత్యకంగా అహ్వానించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సతీష్ రెడ్డి, సెయింట్ పీటర్స్ స్కూల్ ఛైర్మెన్ టీ.వీ బాల రెడ్డి, డైరెక్టర్ టీ.వీ రెడ్డి, సెక్రటరీ కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి బెలూన్ లను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్య, సాంస్కృతిక, క్రీడ రంగాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. అదేవిధంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ...

25 వసంతాలు పూర్తి చేసుకుని ఎందరో విద్యార్థులకు మంచి బావిషత్తును అందించిన సెయింట్ పీటర్ పాఠశాల యజమాన్యానానికి విదేర్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సిబందికి శుభాకాంక్షలు తెలిపారు. టీ.వీ బల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందాలనే స్ఫూర్తితో ఈ పాటశాలను స్థాపించామాని అన్నారు. ఈ పాటశాల విద్య, కళలు, క్రీడలు, సాంకేతిక రంగాలలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థి తల్లిదండ్రులకు, పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. అంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకర్షించాయి. కార్యక్రమంలో పాటశాల డైరెక్టర్ అరుణ రెడ్డి, ప్రిన్సిపాల్ సువర్ణ, తదితరులు పాల్గున్నారు.

## జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాతనే ఉద్యోగ నియామకాలు జరపాలి

### కలెక్టర్ ఏవో కు వినతి !!

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆరు భారత్ డిసెంబర్ 10



ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జిల్లాల వారీగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని మాదిగ జేఏసీ నాయకులు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా పార్లమెంట్ ఇన్చార్జి జయశంకర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ వెంటనే అమలు చేసి ఉద్యోగ నియమకాలలో రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని వర్గీకరణ తర్వాతనే ఉద్యోగ నియామకాల ప్రక్రియ కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఇంచార్జ్ మల్లేష్ నాగర్ కర్నూల్ మాదిగ జేఏసీ యువజన నాయకుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రథసారథి శ్రీమతి గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షుల సమావేశం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి)

సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అసెంబ్లీ కన్వీనర్లు మండలాధ్యక్షుల సమావేశం, నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు శాంత కుమార్ విచ్చేసినారు కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల అధ్యక్షులను బూత్ కమిటీలు క్రియాశీల సభ్యత్వాల వివరణ అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే ఎక్స్ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంత రావు కులకర్ణి మాణిక్ రావు రాజశేఖర్ రెడ్డి సుభాష్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రాజు గౌడ్ సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర,జిల్లా నాయకులు పదాధికారులు,అసెంబ్లీ కన్వీనర్లు కో కన్వీనర్లు,అన్ని %జ% నాయకులు పాల్గొనడం జరిగింది

# జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు

**జిల్లా వ్యాప్తంగా (7470) మంది అభ్యర్థులు హాజరు, (21) పరీక్ష కేంద్రాలు**

**ఇన్చార్జి కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 10



జిల్లా కేంద్రం లో మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, అదనపు ఎస్పీ చెన్నయ్య, గ్రూప్ 2,పరీక్షల ఆర్సిఓ డాక్టర్ బలరామ్ నాయక్, సంబధిత అధికారులతో కలిసి గ్రూప్ 2, పరీక్షల నిర్వహణపై ఇన్చార్జి కలెక్టర్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని,జిల్లా వ్యాప్తంగా (21) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, (7470) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు డిసెంబర్ 16వ తారీకు ఉదయం 10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు,

విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్,కృష్ణవేణి,డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి కి రెండు వాటర్ వేముల సురేష్, తహసీల్దర్లు, గ్రూప్ 2, పరీక్షల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, కలెక్టరేట్ పర్యవేక్షకులు భద్రకాళి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాముల అన్నదానం కోసం ఒక కింటల్ బియ్యం బియ్యాన్ని అందజేసిన వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 10

అచ్చంపేట పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయం దగ్గర నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమానికి అచ్చంపేట మున్సిపాలిటీ సాయి నగర్ కాలనీ రెండో వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు ఒక కింటల్ బియ్యాన్ని అయ్యప్ప స్వామి మాల ధరించిన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మరియు ఆంజనేయ స్వాములకు అందజేయడం జరిగినది. అదేవిధంగా గత పది సంవత్సరాల నుండి శివ స్వాములు, ఇతర రాష్ట్రాలు మరియు తెలుగు రాష్ట్రాల నుంచి శివరాత్రి పండుగ సందర్భంగా పాదయాత్ర చేసే శివ భక్తుల కోసం పది రోజులుగా ఉచిత అన్నదాన్ని అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి వారి దైవ భక్తిని చాటుకున్నారు. ఇలాంటి మరి ఎన్నో కార్యక్రమాలు చేసి ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకున్న సామాజిక సేవ గుణము గల వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు కటకం రఘురాం స్వామి, అయ్యప్ప ఆలయ అధ్యక్షులు మహేష్ స్వామి, లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 10



జిల్లా కేంద్రం లోని మంగళవారం ఐ.డి.ఓ.సి లోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యు అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాల జాబితా డ్రాఫ్ట్ ప్రచురణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు %-% 2025 ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ ప్రచురణ అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 7 వ తేదీన ప్రకటించనైనదని, నాటి నుండి డిసెంబర్, 12 వ తేదీ వరకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఆయా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులకు అబ్జెక్షన్ లు ఇవ్వవచ్చుని డిసెంబర్, 13 వ తేదీ న పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యంతరాలు పరిష్కరించి జిల్లా కలెక్టర్ గారి ఆమోదంతో తుది జాబితా డిసెంబర్, 17 వ తేదీన ప్రచురించబడునని, అదేవిధంగా డిసెంబర్, 12 వ తేదీన మండల స్థాయిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వివిధ రాజకీయ పక్షాల ప్రతినిదులతో సమావేశాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డి.ఎల్.పి.ఓ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కుల దేవతలను పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి

**యాదవ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు హాజరైన బండి రమేష్**

ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ డిసెంబర్ 10:



యాదవుల కులదైవం అయిన శ్రీ చౌడేశ్వరి మాత ఆలయాన్ని, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు తో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని యాదవ సంఘం సభ్యులు ఆహ్వాన మేరకు హాజరైన బండి రమేష్ మాట్లాడుతూ... కుల దేవతలను భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి నియోజకవర్గ యాదవ సంఘం ప్రెసిడెంట్ బత్తుల మల్లేష్ యాదవ్, సంఘం మాజీ అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్, సభ్యులు మహేందర్ యాదవ్ రాజు యాదవ్ నరసింహ యాదవ్ పాండు యాదవ్ ప్రవీణ్ యాదవ్ దుర్గయ్య యాదవ్ నవీన్ యాదవ్ బాలేష్ యాదవ్ శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ ముత్యాలమ్మ దేవి ప్రాణ ప్రతిష్ట

**హాజరుకానున్న కొండ సురేఖ, మంత్రి పొన్నం, జిల్లా కలెక్టర్, దేవాలయ శాఖ కమిషనర్**

**ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న శ్రీ గణేష్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 10:



కుమ్మరిగూడ లోని శ్రీ ముత్యాలమ్మ దేవి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, జిల్లా ఇన్ చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్, దేవాలయ శాఖ కమిషనర్ పాల్గొంటారని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. గత మూడు రోజులపాటు ప్రత్యేకంగా జరుగుతున్న పూజా కార్యక్రమాలలో అమ్మవారి పంచలోహ విగ్రహానికి 81 కళశాలతో, 81 ద్రవ్యాలతో జరిపిన మహాస్నపనం మరియు నవ ఛండీ హెూమం లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు. నేడు ఉదయం 8 గంటలకు ముత్యాలమ్మ వారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వామ్యం అయినా దేవాదాయ శాఖ, పోలీస్ శాఖను ఎమ్మెల్యే శ్రీ గణేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక దృఢత్వాన్ని పెంచుతాయి

**కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరవత్ సురేష్ నాయక్**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 10

కొడకండ్ల మండల కేంద్రంలో సీఎం కప్పు సందర్భంగా మండల స్థాయి క్రీడలను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని అన్నారు. మండలస్థాయి క్రీడలు నిర్వహించడం ఎంతో ఆనందదాయక ˇమన్నారు. క్రీడల్లో ఓటములు గెలుపులు సహజంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. కొడకండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి,రాష్ట్రస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఉన్నారని. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో %జు+టా% స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య జిల్లా కార్యదర్శి ధర్మవరపు బిక్షపతి.

నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ , రామ్ నాయక్మండల ముఖ్య నాయకులు నెమరుగోమ్ముల వెంగళరావు కొడకండ్ల టౌన్ అధ్యక్షులు, మసురం రవీందర్ ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్నసీనియర్ నాయకులు మార్గం రవీందర్.అందే ఎల్లయ్య. అందె.మల్లేష్, మార్గం వంశీ, గిరి గాని కార్తీక్పాఠశాల ఉపాధ్యాయులుపాల్గొన్నారు.